# దొడ్ల హేమంత్ కుమార్ టూర్స్ & ట్రావెల్స్



(ప్రధానకార్యదర్శి : ఆల్ ఇండియా యాత్రా ఆర్గనైజర్స్ & పిలిగ్రిమిస్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్, ఢిల్లీ)

H.O. : Shop No.NB 39, కాళేశ్వరరావుమార్కెట్ (పైభాగంలో) ఓల్డ్ బిల్డింగ్,
వస్త్రలత ఎదురుగా, విజయవాడ-520 001
website : www.dodlastoursandtravels.com
ఫోన్స్: S.T.D. : 0866 (O) 2422727, 2424145 (R) 2562555 Cell : 94400 30939
Cell : 94945 31001, 98481 24759, 94944 78234

శాంకరీదేవి సమేత
తిరుకోనేశ్వర్ దేవాలయం
ట్రింకోమలై





లంకాయాం శాంకరీదేవి తొలిశక్తి పీఠ దర్శనమునకు వీలుగా...

## 8 రోజులు - 10 క్షేత్రములు - విమానయానం

చెన్నై, కంచి, చిల్లా, మనల్‌వారి, అనూరాధపుర, ట్రింకోమలై, దంబుల్లా, క్యాండీ, నువ్వారెలియా మొదలగువాటితో...

యాత్రా నెలలు : ఫిబ్రవరి, మార్చి, ఏప్రియల్ మరియు ఆగష్టు, సెప్టెంబరు, అక్టోబరు నెలల్లో

# శ్రీలంక శాంకరీదేవి-రామాయణ యాత్ర




విజయవాడ నుండి చెన్నై వరకు పోనురాను 3 టైర్ ఎ.సి. క్లాస్ రైలు ఛార్జీలు.
చెన్నై నుండి కొలంబోవరకు పోనురాను విమాన ఛార్జీలు, ఉ॥ కాఫీ, టిఫిన్, రెండు పూటలా శాకాహార భోజనం, ఎ.సి. బస్సు ఛార్జీలు, రూంరెంట్లతోసహా

టిక్కెట్టు 1కి. రూ. 41,999/-లు అడ్వాన్సు రూ.25,000/-లు కట్టి తమ టిక్కెట్టును
3 నెలలు ముందుగానే రిజర్వు చేసుకొనగలరు.

**రో॥ క్షేత్రములు** **వివరములు**

*విజయవాడ నుండి చెన్నైకు రైలులో ప్రయాణం.*

**1రో॥ కంచి** చెన్నై నుండి బస్సులో బయల్దేరి అష్టాదశ శక్తిపీఠాలలో రెండవది అయిన కంచికామాక్షి అమ్మవార్ని, శివకంచిలోని పంచభూత లింగాలలో ఒకటైన పృథ్వి లింగం ఏకాంబరేశ్వరస్వామిని, విష్ణుకంచిలోని వరదరాజస్వామిని, బంగారు-వెండి బల్లులను స్పర్శించి తిరిగి రాత్రికి చెన్నై చేరుట.

**1రో॥ కొలంబో** చెన్నై నుండి విమానములో కొలంబోకు బయలుదేరుట.పంచముఖ ఆంజనేయస్వామి ఆలయదర్శనము. అందమైన కొలంబో సిటీ చూచుట. కేలనియా ప్రస్తుతం ఇచ్చట బుద్ధుని గుడి మరియు విభీషణుని గుడి వెలసియున్నవి. బుద్ధుని గుడి బయట విభీషణుని పట్టాభిషేక సన్నివేశములు చెక్కబడి ఉన్నవి.

**1రో॥ మనల్‌వారి** శ్రీరామచంద్రుడు పూజించిన సైకతలింగ దర్శనము.

**చిల్లా** చిల్లా లోని మునీశ్వరన్ కోయిల్ (రావణ సంహారానంతరం శ్రీరామచంద్రుడు అర్చించిన శివలింగం) దర్శనము.

**1రో॥ అనురాధాపురం** మహాబోధి వృక్షము. బుద్ధగయలోని బుద్ధుడు జ్ఞానోదయం పొందిన రావిచెట్టు నుండి ఒక కొమ్మను అశోక చక్రవర్తి కుమార్తె సంఘమిత్ర తీసుకొని వచ్చి నాటిన మాహాబోధి వృక్షము. దీని ఆకులు బంగారు రంగులో మిలమిల మెరుస్తాయి. ఇంకా ఎన్నో చారిత్రక కట్టడాలకు సాక్షి ఈ మహాబోధి వృక్షం. చుట్టూగల బౌద్ధపగోడాల సందర్శనవం.

**1రో॥ ట్రింకోమలై** ప్రసిద్ధి గాంచిన తిరుకోనేశ్వర్ మందిరం. నవ వ్యాకరణ పండితుడు, బ్రహ్మ మునిమనుమడు అయిన రావణ బ్రహ్మ ... నిత్యం పూజించి తరించిన శివాలయం ఇది. క్రీస్తుశకం 3వ శతాబ్దంలో మహాసేన రాజు నిర్మించిన దీనిని పోర్చుగీసువారు ధ్వంసంచేయగా పురావస్తు పరిశోధకుడు మైక్‌విల్‌సన్ శిథిలాలను కనుగొని అక్కడయున్న లింగాలను గుర్తించగా తిరిగి ప్రతిష్ఠించి నూతనంగా దేవాలయాన్ని నిర్మించారు. ప్రస్తుతమున్న శివలింగాన్ని శ్రీరామచంద్రమూర్తి ప్రతిష్ఠించాడని ఐతిహ్యం కలదు. శ్రీలంకలోని ప్రఖ్యాత 5 శివలింగాలలో ఇది ఒకటి.

*ఈ దేవాలయప్రాంగణములోనే స్వామి గణపతి సచ్చిదానందవారిచే పునః ప్రతిష్ఠించబడిన "లంకాయాం శాంకరీదేవి" అష్టాదశ శక్తి పీఠాలలో ప్రథమ శక్తిపీఠమైన శాంకరీదేవి దర్శనం. పురాతన భద్రకాళీ అమ్మవారిదేవాలయం, లక్ష్మీనారాయణ మందిరము, వేడినీటి బావులు మొ॥ దర్శించుట.*

**1రో॥ ధంబుల్లా** ఇచ్చట పురాతనమైన 5 గుహలున్నాయి. వాటిలో ఒకటి అత్యంత ప్రఖ్యాతమైన గోల్డెన్‌రాక్ టెంపుల్. 47 అడుగుల పెద్ద బుద్ధ విగ్రహమున్నది. గుహ పైకప్పే మొత్తం రంగురంగుల బుద్ధుని చిత్రాలతో చిత్రించబడియున్నాయి.

**క్యాండీ** బుద్ధుని దంతం ఉంచిన గులాబీరంగు దేవాలయం ప్రపంచ ప్రఖ్యాతి చెందింది. బుద్ధుని దంతాన్ని జులై, ఆగష్టు నెలలో ఊరేగిస్తారు. ఇక్కడి ప్రజలు దీన్ని ప్రధాన పండుగగా భావిస్తారు. ఈ పండుగను 'ఇసాలా పెరాహెరా' అంటారు. క్యాండీ సరస్సు మొ॥ చూచుట.

**1రో॥ రాంబోడ-నువర్‌ఎలియా:** రాంబోడ కొండల నుండి హనుమంతుడు సీతాదేవికై అన్వేషించెనని స్థానికులు భావింతురు. చిన్మయమిషన్ వారు ఇచ్చట 16 అడుగుల హనుమంతుని విగ్రహంతో మందిరంను నిర్మించారు. ఈ ఆలయం నుండి రాంబోడ కొండలు ఆహ్లాదకరంగా కనిపించును. వేలాది ఎకరాలలో టీ ఎస్టేట్లు ఈ కొండలపై ఉన్నవి. టీ ఫ్యాక్టరీని చూచుట.

**గాయత్రీ పీఠం** మేఘనాథుడు (రావణుని కొడుకు) ఈ స్థలంలోనే శివునికై ఘోరతపస్సు గావించి, శివుని ప్రసన్నం చేసికొని అద్భుత శక్తులను పొందెనని చెప్పదురు. 101 లింగాలు ఈ గాయత్రీ పీఠంలో ఉన్నవి. గాయత్రీ పీఠం చూసుకొనుట.

**సీతాదేవి అశోకవాటిక** ఎప్పుడు పచ్చగానుండే ఎత్తైన కొండలమధ్య ఈ ఆలయంకలదు. సీతాదేవి హృదయం గెలుచుకొనుటకు రావణుడు ఈ స్థలం ఎన్నుకొనెనని భావింతురు. ఆలయం ప్రక్కనేయున్న చిన్న ప్రవాహంలో సీతాదేవి స్నానమాడెనని చెప్పదురు. ప్రస్తుతం ఈ ఆలయంలో ఉన్న రామ-సీతా, లక్ష్మణుడు మరియు హనుమంతుని విగ్రహాలు ఈ ప్రవాహం ప్రక్కనే లభించినవని స్థానిక పెద్దలు చెప్పదురు. వేలాది సంవత్సరాల నుండి ఒకతరం నుండి మరొక తరం వరకు చెప్పకొను విషయాలను బట్టి ఇచ్చటనే అశోకవనం ఉన్నదని చెప్పదురు. హనుమంతుని పాదముద్రలు ఈ ప్రవాహం ప్రక్కన కనిపించును.

**దివురంపొల** తన శీలాన్ని నిరూపించుకొనుటకై, ఇచట గద్దెపై సీతాదేవి అగ్ని ప్రవేశం చేసుకొన్నది. ఇచ్చట చేసిన ప్రమాణాలను శ్రీలంక న్యాయస్థానాలలో సైతం ఆమోదించెదరు. సువారఎలియా నుండి దివురుంపొల 35 కి.మీ. దూరంలో ఉన్నది.

***యాత్రాభిలాషులకు గమనిక :*** మన్నార్, తలైమన్నార్, జాఫ్నా, నాగద్వీపం చూడదలచిన 2 రోజుల ప్రయాణం **రూ.5,994/-లు** అదనంగా చెల్లించిన ఏర్పాటు చేయగలం

**1రో॥ మన్నార్** మన్నార్ ఐలాండ్‌లోని ప్రఖ్యాత తిరుక్కేతీశ్వరుని ఆలయాన్ని రావణుని మామగారైన మనోతై నిర్మించాడని పురాణాలలో కలదు. ఈ దేవాలయాన్ని భృగుమహర్షి సందర్శించారని, కేతువు పూజించుట వలన కేతేశ్వరాలయం అయ్యిందని పురాణాలలో వివరించారు. శ్రీలంకలో ప్రఖ్యాతి గాంచిన 5 శివలింగాలలో ఇది ఒకటి.

**తలైమన్నార్** శ్రీరామచంద్రమూర్తి రామేశ్వరంలోని ధనుష్కోటినుండి ఈ ప్రదేశం వరకు వారధిని నిర్మించి శ్రీలంకలో అడుగిడిన పవిత్ర ప్రదేశం.

**1రో॥ జాఫ్నా** శ్రీలంకదేశానికే శిరస్సువంటిదియైన జాఫ్నాలోని పురాతనమైన కీరిమలై నాగులేశ్వరుని ఆలయం. ఈ ఆలయ ప్రాంతంలో నాగులముని తపస్సుచేస్తూ శివ లింగాన్ని ప్రతిష్ఠించి అక్కడే యున్న సరస్సులో స్నానంచేసి తనకున్నటువంటి ముంగిస రూపంనుండి విముక్తిని పొందాడని దానివలన కీరిమలై అనే పేరు వచ్చింది. తమిళంలో కీరిఅంటే ముంగిస అనియర్థం. శ్రీలంకలో ప్రఖ్యాతి గాంచిన 5 శివలింగాలలో ఇది ఒకటి. నల్లూరు స్కందస్వామి (సుబ్రహ్మణ్యేశ్వరస్వామి) 10వ శతాబ్దంలో చోళదేశపు మహారాణి శంబయాన మహాదేవిచే నిర్మించబడిన అత్యంత మహిమగల దేవాలయం.

**నాగద్వీపం** జాఫ్నాపట్టణానికి అతిచేరువలో ఉన్న మనోహరసుందర ద్వీపం నాగద్వీపం. బ్రహ్మాండపురాణాలలో దీనిని వర్ణించడం జరిగింది. ఆదిశంకరాచార్యులవారు తెలియ జేసినటువంటి 64 శక్తి పీఠాలలో ఇదియొకటి. సతీదేవి కాలిమడమ పడిన ప్రదేశం. ఈ అమ్మవారిని పార్వతి, నాగపోసాని, భువనేశ్వరి అనికూడా అంటారు. 10 లక్షల సం॥ల క్రితం శ్రీలంకలో నివసించిన నాగజాతి ప్రజలు ఈ దేవాలయన్ని నిర్మించారని ప్రతీతి. గర్భగుడిలో 5 తలలు కలిగిన సర్పరూపంలో అమ్మదర్శనం విశేషం. భారత దేశ ద్రవిడ సాంప్రదాయం ప్రకారం హిందువులంతా నాగులని పూజించడం అనాదిగా వస్తున్న ఆచారం. 108 శక్తిపీఠాలలో ఒకటైన నాగపోసాని అమ్మన్‌ను దర్శించుట.

**ప్రాయచిత్తం** రావణుని సంహరించడం వలన శ్రీరామునికి కలిగిన బ్రహ్మహత్యాపాతకం నుండి విముక్తి కోసం శివుడు 5 లింగాలను ప్రసాదించాడని, వాటిని శ్రీలంకలోని అన్ని దిక్కులలో ప్రతిష్ఠించాడని, ఆ లింగాలు శ్రీలంకకు రక్షణ కవచంగా విపత్తులనుండి కాపాడుతున్నాయని స్థానిక ప్రజల నమ్మకం. 5 శివలింగాల మధ్యప్రాంతంగా శ్రీలంక విరాజిల్లుతోంది.

**నూతన సంవత్సరం, సంక్రాంతి, తెలుగు ఉగాది శుభాకాంక్షలతో ...**

ఆధ్యాత్మిక చింతనకు ఆలవాలమై సర్వమతాల సమైక్యతారాగంలో మానవత్వ విలువలకు నిలయమై శాంతి సౌభాగ్యములతో వర్థిలుతున్న భారతదేశము అందుగల పుణ్యక్షేత్రములను ప్రజలచేత సందర్శింపచేసి వారి జీవితాలలో వెలుగుల నింపి శాంతి మార్గములో పయనింప చేయడానికి వీలుగా, గత **57** సంవత్సరాల నుండి తీర్థయాత్రల రంగంలో ముందుండి సమగ్రసేవలనందిస్తున్న ఏకైక అగ్రశ్రేణి సంస్థ నిర్వహణలో పాల్గొనమని ఆహ్వానిస్తున్నాము.



















**ముఖ్యగమనిక :** పాసుపోర్టు విలువ యాత్రనుండి తిరుగువచ్చునాటికి 9 నెలలు వ్యవధి ఉండాలి. యాత్రాభిలాషులు వెంటనే అడ్వాన్సు పైకంతోపాటు తమ పాసుపోర్టు ఫోటోస్టాట్ కాపీని పంపించగోర్తాం. ప్రయాణపు తేదీకి 4 నెలలు ముందుగానే రైలు టిక్కెట్లు ఇస్తారు గనుక, అంతకు ముందే మాకు అడ్వాన్సు కట్టి రిజర్వు చేయించు కొనకోర్తాం. విదేశీ యాత్రలు డాలరు విలువ మీద ఆధారపడి నడుస్తుంటవి. డాలరు రేటు పెరిగిన కొద్దీ రూపాయి విలువ పడిపోయి తప్పనిసరిగా ఛార్జీలు పెరిగే అవకాశం ఉంటుంది. అలాగే విమాన ఛార్జీలు ఎక్కువ తక్కువలు నడుస్తుంటాయి గనుక ముందుగానే టిక్కెట్టు బుక్‌చేసుకొని సహకరించిన యెడల ప్రకటించిన చార్జీలకే యాత్రను చేయించగలం.



















**గమనిక:** 40కి మించి గ్రూపువారికి కావలసిన తేదీలలో యాత్ర ఏర్పాటు చేయబడును.